ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 01.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉగ్రవాదానికి ఆర్థిక సాయం, నియామకాలు, తీవ్రవాద విస్తరణ, సురక్షిత స్థావరాలను పూర్తిగా నిర్మూలించాలని SCO సభ్య దేశాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.

2. ఆరు దశాబ్దాలకు పైగా పాఠ్యపుస్తకాలు, అభ్యాస సామగ్రి, పాఠ్యాంశాల రూపకల్పన ద్వారా భారతీయ విద్యా వ్యవస్థలో NCERT కీలక పాత్ర పోషించిందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రశంసించారు.

3. ఈనెల 5న చేపట్టాల్సిన నిరసనను ఉపసంహరించుకుంటున్నట్లు CJP ప్రకటించిన నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం స్వాగతించింది.

4. దేశంలో ఉల్లిపాయల నిల్వలు తగినంత పరిమాణంలో అందుబాటులో ఉన్నాయని, వ్యాపారుల వద్ద పంచదార స్టాక్ పరిమితిని 2 వేల క్వింటాళ్లకు తగ్గిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

**REV EVE PM BISHKEK VISIT**

కిర్గిజ్ రిపబ్లిక్ రాజధాని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొని ప్రసంగించారు. ఉగ్రవాదానికి ఆర్థిక సాయం, నియామకాలు, తీవ్రవాదం విస్తరణ, సురక్షిత స్థావరాలను పూర్తిగా నిర్మూలించాలని SCO సభ్య దేశాలకు ఆయన పిలుపునిచ్చారు. ఉగ్రవాదంపై పోరులో ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదని, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు, సంఘర్షణలు దేనికీ పరిష్కారం కావని, చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే వివాదాలను పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు. ప్రాంతీయ అనుసంధానత, వర్తక వాణిజ్యాలకు భారత్ మద్దతు ఇస్తుందని, అయితే ఇది అన్ని దేశాల సార్వభౌమత్వానికి, ప్రాంతీయ సమగ్రతకు కట్టుబడి ఉండాలని అన్నారు.

NSD

**EVE JOSHI NCERT**

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ 66వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు న్యూఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ... ఆరు దశాబ్దాలకు పైగా పాఠ్యపుస్తకాలు, అభ్యాస సామగ్రీలు, పాఠ్యాంశాల రూపకల్పన ద్వారా భారతీయ విద్యా వ్యవస్థలో NCERT కీలక పాత్ర పోషించిందని ప్రశంసించారు. జాతీయ విద్యా విధానం 2020 ఆధారంగా సమగ్ర వికాసం, సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, అనుభవపూర్వక అభ్యాసానికి పెద్దపీట వేస్తూ నూతన పాఠ్యపుస్తకాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో ఉన్న 22 భాషలతో పాటు 93 గిరిజన భాషలతో కలిపి మొత్తం 121 భారతీయ భాషల్లో 1 నుండి 8వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలను సవరించి అందుబాటులోకి తెస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. భారతీయ సంప్రదాయ పరిజ్ఞానాన్ని ఈ పాఠ్యాంశాల్లో విలీనం చేసినట్లు చెప్పారు. విద్యా రంగంలో AI, డిజిటల్ లిటరసీ పెరుగుతున్న నేపథ్యంలో పరిశోధనా వ్యవస్థను, సాంకేతికతను మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

NSD

**BJP-ECONOMY GROWTH**

ప్రపంచవ్యాప్తంగా అనేక ఆర్థిక అనిశ్చితులు ఉన్నప్పటికీ, భారతదేశం **7.8 శాతం** జిడిపి వృద్ధి రేటును నమోదు చేసిందని బిజెపి సీనియర్ నాయకుడు, ఎంపీ రవిశంకర్ ప్రసాద్ తెలిపారు. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన... ప్రపంచవ్యాప్త సంక్షోభాలు, యుద్ధాలు, ఆర్థిక సవాళ్ల మధ్య కూడా నమోదైన ఈ గణాంకాలు ప్రపంచంతో పోలిస్తే భారత్ ఎంత బలంగా ఉందో చాటిచెబుతున్నాయని అన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ "భారత ఆర్థిక వ్యవస్థ ఒక నిర్జీవమైన వ్యవస్థ" అని చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ రవిశంకర్ ప్రసాద్... రాహుల్ గాంధీకి ఆర్థిక నిర్వహణ, ఆర్థిక అభివృద్ధిపై ఎలాంటి కనీస అవగాహన లేదని ఆరోపించారు.

బైట్ ... రవిశంకర్ ప్రసాద్, ఎంపీ

NSD

**BHUPENDER YADAV - IGEF**

వాతావరణ మార్పులు, జీవవైవిధ్య క్షీణత, కాలుష్యం, వనరుల కొరత వంటి పర్యావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు సమగ్ర, సమన్వయ పరిష్కారాలు అవసరమని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన 4వ ఇండో-జర్మన్ ఎన్విరాన్‌మెంట్ ఫోరమ్ ప్రారంభ సమావేశంలో మంత్రి ప్రసంగిస్తూ... వాతావరణ స్థితిస్థాపకత, వనరుల సమర్థవంతమైన వినియోగం, సుస్థిర అభివృద్ధికి రెండు దేశాల మధ్య మరింత సహకారం అవసరమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, ఆర్థికాభివృద్ధి ఒకదానికొకటి పోటీ పడేవి కావని భారత్ నిరూపించిందని, నిర్ణయించిన లక్ష్యాలను భారత్ గడువు కంటే ముందే పూర్తి చేస్తోందని వెల్లడించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన చిత్తడి నేలల పరిరక్షణ, వివేకవంతమైన వినియోగంపై భారత్-జర్మనీల మధ్య ఒక ఉమ్మడి ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

NSD

**REV. GOVT- CJP**

ఈనెల 5న చేపట్టాల్సిన నిరసనను ఉపసంహరించుకుంటున్నట్లు CJP ప్రకటించిన నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం స్వాగతించింది. న్యూఢిల్లీలో ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి

జగత్ ప్రకాష్ నడ్డా... ఆందోళన బాట పట్టిన విద్యార్థులపై నమోదైన కేసులను ఉపసంహరించుకుంటామని, భవిష్యత్తులో వారిపై ఎలాంటి కఠినమైన చర్యలు తీసుకోబోమని హామీ ఇచ్చారు. భారతీయ జనతా పార్టీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్రం సంప్రదింపులు జరిపిందని, ఇచ్చిన హామీ నెరవేరుస్తున్నామని ఆయన తెలిపారు. యువత పురోగతి, వికాసమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు.

బైట్ ... జేపీ నడ్డా, కేంద్ర మంత్రి

NSD

**PREZ- ODISHA ARTISTS**

ఒడిశాలోని గంజాం, గజపతి జిల్లాలకు చెందిన కళాకారుల బృందంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముర్ము... విద్య వ్యక్తిగత ప్రగతికే కాకుండా సమాజ వికాసానికి అత్యంత కీలకమైందని చెప్పారు. నాణ్యమైన విద్యను అభ్యసించడంతో పాటు ఆధునిక నైపుణ్యాలను పెంపొందించుకునేలా యువతను ప్రోత్సహించాలని కళాకారులకు సూచించారు. తమ సంపన్న సాంస్కృతిక వారసత్వం, సాంప్రదాయ మూలాలను వీడకుండానే ఆధునిక అభివృద్ధిని ఆహ్వానించాలని ముర్ము పిలుపునిచ్చారు.

NSD

**GOVT. - ONION STOCKS**

దేశంలో ఉల్లిపాయల నిల్వలు తగినంత పరిమాణంలో అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. రాబోయే పండుగల సీజన్‌లో ధరలు పెరగకుండా అదుపులో ఉంచేందుకు 'కంద ఎక్స్‌ప్రెస్' రైళ్లు, రోడ్డు రవాణా ద్వారా బఫర్ నిల్వలను విడతలవారీగా మార్కెట్‌లోకి విడుదల చేయడం ప్రారంభించినట్లు పేర్కొంది. వినియోగదారులకు తక్కువ ధరకే ఉల్లిపాయలను అందుబాటులోకి తెచ్చేందుకు 19 ప్రధాన నగరాల్లో రిటైల్ విక్రయాలను విస్తరించడంతో పాటు 30కి పైగా ట్రక్కుల ద్వారా సరఫరాను వేగవంతం చేశారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం, దాదాపు 3 వేల 400 మంది రైతులకు సకాలంలో 210 కోట్ల రూపాయల చెల్లింపులను

నేరుగా జరిపినట్లు వెల్లడించింది. సరుకు రవాణా, పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు.

NSD

**SUGAR STOCK - GOVERNMENT**

దేశంలో పంచదార నిల్వల అక్రమ రవాణా, కృత్రిమ కొరత సృష్టించడం, ఊహాజనిత వ్యాపారాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వ్యాపారుల వద్ద పంచదార స్టాక్ పరిమితిని 4 వేల క్వింటాళ్ల నుండి 2 వేల క్వింటాళ్లకు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిబంధన ఈనెల 15వ తేదీ నుండి నవంబర్ 30వ తేదీ వరకు అమల్లో ఉంటుంది. కొత్త నిబంధనల ప్రకారం, వ్యాపారులు తాము సేకరించిన సరుకును 30 రోజులకు మించి నిల్వ ఉంచుకోవడానికి వీల్లేదు. అయితే, కోల్‌కతా, దాని చుట్టుపక్కల మెట్రోపాలిటన్ ప్రాంతాలకు మాత్రం ఈ పరిమితిని గతంలో ఉన్నట్లే 4 వేల క్వింటాళ్లుగానే కొనసాగించారు. కోల్‌కతా ప్రాంతం ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల నుండి పంచదారను దిగుమతి చేసుకుని ఈశాన్య రాష్ట్రాలకు సరఫరా చేసే ప్రధాన కేంద్రంగా ఉన్నందున ఈ మినహాయింపు ఇచ్చినట్లు వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**CHOUHAN- PM-DDKY**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు న్యూఢిల్లీలో ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపిక చేసిన 100 జిల్లాల్లో పథకం అమలును వేగవంతం చేయడం, వివిధ పథకాల సమన్వయం, జిల్లాల పనితీరు మెరుగుపరచడం, రైతులకు ప్రత్యక్ష లబ్ధి చేకూరేలా చూడటంపై ఈ సమీక్షలో ప్రధానంగా దృష్టి సారించారు.

NSD

**PARAS: MEENU EP-II 01.09.2026**

**REV EVE PM BISHKEK VISIT WITH V/C**

Prime Minister Narendra Modi today participated in the 26th Meeting of the Council of Heads of State of the Shanghai Cooperation Organization -SCO, held in Bishkek, the capital of Kyrgyz Republic. Addressing the summit, Prime Minister called upon all member countries to dismantle the entire ecosystem of terrorist

financing, recruitment, radicalisation and safe havens. He said, there can be no place for double standards on terrorism. Mr Modi expressed concern over the ongoing conflicts in different parts of the world. He said, wars and conflicts are not a solution to any problem and all disputes should be resolved through dialogue and diplomacy. The Prime Minister said, India supports all efforts that connect markets, facilitate trade and open new avenues for development. However, he stressed that such efforts must fully respect the sovereignty and territorial integrity of all countries. Mr Modi said, India had proposed the Shanghai Cooperation Organisation Civilisation Dialogue Forum last year. He expressed happiness that its first session will be held in India this year. India's priorities have found prominent place in the SCO Bishkek Declaration. More from our correspondent -

**(V/C-VIKALP SHUKLA)**

*The Declaration reaffirmed the idea of "One Earth, One Family, One Future" for developing dialogue. SCO member states strongly condemned terrorism in all its forms and manifestations and said that double standards in combating terrorism are unacceptable. They also called for concerted efforts against terrorism, including the cross-border movement of terrorists. The Declaration also stressed greater scientific, technical and innovative cooperation through active participation of young people, including the SCO Young Scientists Forum, an Indian initiative. Leaders welcomed the SCO Civilization Dialogue Forum to be held in India this year and noted India's initiative of the SCO Young Authors Conference. The Declaration also provides for including English as an official and working language of the SCO. Vikalp Shukla, Akashvani News, Bishkek*.

Prime Minister Modi has left for New Delhi after concluding his successful visit to Kyrgyzstan this afternoon. In a social media post, Mr Modi said that the various meetings on the sidelines of SCO Summit will lead to substantive benefits for India. At the same time, shared a roadmap for the time ahead as the SCO plans for the next 25 years. MEA spokesman said that the visit was marked by productive engagements, and tangible outcomes, further strengthening India's engagement with the region.

<>**Vikalp Shukla/ Bishkek/ MAIL/ 1731 HRS**

**BHUPENDER YADAV - IGEF**

Environment, Forest and Climate Change Minister Bhupender Yadav, today said that environmental challenges such as climate change, biodiversity loss, pollution and resource depletion require integrated and collaborative solutions. Addressing the opening session of the 4th Indo-German Environment Forum (IGEF), Mr Yadav said that the theme - Together For More Resilience - reflects the need for stronger cooperation to build climate-resilient, resource-efficient and sustainable development pathways. The Minister co-chaired the event along with German Minister for Environment, Climate Protection, Nature Conservation and Nuclear Safety, Carsten Schneider, in New Delhi.

Addressing the Forum, Mr Yadav noted that environmental sustainability

can no longer be addressed in isolation, and emphasised the need for cooperation in building a climate-resilient future. The Minister said that India’s development experience has demonstrated that environmental ambition and economic development need not be competing objectives. He added that India has been consistently achieving its commitments under its Nationally Determined Contribution (NDC) ahead of schedule, reflecting the scale at which environmental transformation is taking place in the country. During the event, India and Germany signed a Joint Declaration of Intent on Conservation and Wise Use of Wetlands of International Importance.

**<><>BHANU/1552 HRS**

**PARAS EP-1 01.09.2026**

**PREZ- ODISHA ARTISTS**

President Droupadi Murmu today interacted with a group of artists from Ganjam and Gajapati districts of Odisha at Rashtrapati Bhavan. Through a social media post she shared this information. During the interaction, she emphasised that education plays an important role in the progress of individuals as well as society. President Murmu urged them to encourage and support younger generations to receive education and acquire relevant skills. She added that they should embrace modern development while remaining rooted in their rich cultural heritage and traditions.

**<><>AMAN/1544 HRS**

**PARAS EP-I 01.09.2026**

**GOVT. - ONION STOCKS**

The Government said that the country has adequate availability of onion and it has begun a calibrated and targeted release of buffer stocks through Kanda Express and road transport to ensure moderation of seasonal price pressures. The Consumer Affairs, Food and Public Distribution Ministry said that retail intervention efforts have expanded significantly across 19 cities, supported by the dispatch of over 30 trucks to ensure widespread availability. The Ministry has informed that two Kanda Express consignments have been dispatched from Nashik as part of this initiative. It added that the first rake, carrying 450 Metric Tonnes of onions, reached Delhi and was subsequently distributed across Varanasi, Lucknow, Chandigarh and Amritsar and across the Delhi-NCR region. The Ministry further said that the second rake, carrying 840 MT of onions, reached Chennai yesterday and is likely to be distributed across various districts of Tamil Nadu. The Ministry noted that around one thousand Metric Tonnes of onions are being transported by road to major consumption centres, based on prevailing market conditions and price trends. The Ministry has informed 210 crore rupees have been paid directly to around three thousand 400 farmers, ensuring timely payments. The Government remains committed to supporting onion farmers while ensuring adequate and affordable availability for consumers.

The Government has also put in place robust security measures to prevent any leakages and address security concerns during the movement and disposal of large quantities of onions through railway rakes. It highlighted that the release of onions from buffer stocks has improved market availability and prices have shown a decline from the day following the commencement of disposal, with increased supplies expected to further support price stability.

**<><>ARZOO/BHANU/1541 HRS**

**PARAS EP-I 01.09.2026**

**SUGAR STOCK - GOVERNMENT**

The Government has reduced the stock holding limit for sugar dealers from four thousand quintals to two thousand quintals effective from the 15th of this month till the 30th of November this year. The new stock limit is aimed to curb hoarding and speculative trading, protect consumer interest by ensuring adequate availability and price stability. At present, a stock holding limit of four thousand quintals on sugar dealers across the country is effective from 1st of August this year. Under the amended provisions a sugar dealer shall not hold any stock for a period exceeding 30 days from the date of receipt of such stock. The sugar dealer shall not also keep sugar in stock at any time and in any place throughout the country in excess of two thousand quintals. However, the stock holding limit shall remain at four thousand quintals for Kolkata and its extended metropolitan areas considering the specific market requirements of the region.

The Ministry of Consumer Affairs, Food and Public Distribution said that the Kolkata area is sourcing sugar from Uttar Pradesh and Maharashtra and supplying to the eastern part of the country, including the North-Eastern region. Therefore, the existing limit of four thousand quintals has been retained for Kolkata and its extended metropolitan areas. The Government has assured consumers that it is taking all necessary steps to maintain adequate availability, orderly supplies and price stability of sugar in the domestic market, while ensuring that genuine trade and distribution activities continue without disruption.

**<><>BHANU/1524 HRS**

**SHAILESH DP-I 01.09.2026**

**BJP-ECONOMY GROWTH**

Senior BJP leader and Party MP Ravi Shankar Prasad today said that despite global uncertainties, India's GDP recorded a growth of 7.8 percent. Briefing media at party headquarters in New Delhi, Mr Prasad said that amid global crises, conflicts and economic challenges, these numbers show where India stands compared to the rest of the world. The BJP leader hit out at the Leader of Opposition in the Lok Sabha and Congress leader Rahul Gandhi over his remark that Indian economy is a dead economy. He alleged that Mr Gandhi is

bereft of any understanding of economic management and economic development.

**BYTE- RAVI SHANKAR PRASAD**

**AKSHIT/1411HRS**

**PARAS EP-I 01.09.2026**

**EVE JOSHI NCERT**

Education Minister Pralhad Joshi today said that NCERT has played an important role in the Indian education system for more than six decades, particularly through its textbooks, learning materials, and curriculum frameworks. The Minister was speaking at the 66th Foundation Day celebrations of NCERT at its headquarters in New Delhi. The Minister said that the National Education Policy (NEP) 2020 provided a framework for reforms in school education, with emphasis on holistic development, creativity, critical thinking, experiential learning and competency-based education. He highlighted NCERT's work on the National Curriculum Framework for Foundational Stage (NCF-FS) 2022, the National Curriculum Framework for School Education (NCF-SE) 2023, and the development of new textbooks for Grades 1 to 9.

Appreciating NCERT's efforts towards multilingual education, the Minister noted that textbooks for Grades 1 to 8 were being prepared in all 22 languages listed in the Eighth Schedule of the Constitution, along with 121 primers in different Indian languages, including 93 tribal languages. He added that the new textbooks were making learning more engaging and relevant while remaining rooted in India's heritage, with Indian Knowledge Systems integrated across the textbooks.

Mr Joshi also emphasised the need for NCERT to continue strengthening its research ecosystem and use of technology, particularly in view of the growing role of Artificial Intelligence in education and society. He noted the importance of equipping learners with digital literacy, AI awareness, critical thinking, problem-solving and innovation skills, while also giving due attention to the mental well-being of students through appropriate curricular interventions, psychosocial support and teacher training.

Highlighting the launch of the Robotics Learning Centre, Translation Lab, and the upgraded Television Studio, Mr Joshi said that these facilities would support technology-enabled learning, education in Indian languages, and the development of educational content. He added that the next phase

of NCERT’s development should build on its existing institutional experience while responding to emerging educational needs.

**<><>BHANU/1809 HRS**

**PARAS EP-1 01.09.2026**

**REV. GOVT- CJP**

Government today welcomed the decision announced by the CJP to call off the protest scheduled for **September 5**. Talking to media in New Delhi, Union Minister Jagat Prakash Nadda assured that the cases registered against the protesting students would be withdrawn and that no harsh action would be taken against them in the future. He said that Centre has also consulted with the state governments ruled by the BJP and are now fulfilling that assurance. He added that the government’s top priority is progress and development of the youth.

**Byte- JP NADDA**

**<><>ANUPAM/ANAND/AMAN/1806 HRS**

**PARAS EP-I 01.09.2026**

**CHOUHAN- PM-DDKY**

Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan today reviewed the progress of the Prime Minister Dhan-Dhaanya Krishi Yojana (PM-DDKY) in New Delhi. The review focused on accelerating implementation in the 100 identified districts, strengthening convergence among schemes, improving district-level performance and ensuring that interventions translate into measurable outcomes and tangible benefits for farmers. During the review, the Minister was apprised of the progress of PM-DDKY through the scheme’s dashboard, including district-wise performance, District Action Plans, field monitoring by Central Nodal Officers, financial progress, capacity building, convergence of schemes and mechanisms being developed to track beneficiary-level outcomes. The review noted that all 100 districts have uploaded their District Action Plans (DAPs) and feedback has been provided on the DAPs of all 100 districts. The Ministry of Agriculture and Farmers Welfare said that the scheme is being implemented through the convergence of 36 Central schemes of 11 Ministries and Departments, along with State schemes and private-sector participation. A total of 121 indicators, comprising 74 output indicators and 47 outcome indicators, have been identified across the 36 schemes for monitoring progress against annual targets.

**SHIVANG/BHANU/1659 HRS**